

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 22-6-2025 పేజీలు : 8



# క్వాలిటీ ఏజెన్సీ కమీషన్ల కక్కుర్తి

**కోల్‌సిటీ, జూన్ 21:** రామగుండం నగర పాలక సంస్థలో అభివృద్ధి పనుల్లో నాణ్యత పరిశీలించేందుకు కార్పొరేషన్ థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏర్పాటు చేసుకొంది. అభివృద్ధి పనుల్లో నాణ్యతను పరిశీలించేం దుకు అంచనాలపై ఒక శాతం రేటుతో ఏజెన్సీని ఏర్పాటు చేసుకుంటే కాగితాలు, బిల్లులకే పరిమితమైంది. కోర్ కంటింగ్‌కు, క్వాలిటీ సర్టిఫికెట్‌కు కమీషన్ తీసుకుని నాణ్యత లేకుండానే సర్టిఫికెట్లు ఇస్తున్నట్టు కాంట్రాక్టర్లే బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇటు కాంట్రాక్టర్ల వద్ద, అటు కార్పొరేషన్ వద్ద బిల్లులు వసూలు చేసుకుంటున్న థర్డ్ పార్టీ ఏజెన్సీ నాణ్యత విషయంలో కాగితాలకే పరిమితమైంది. దీంతో కాంట్రాక్టర్లది ఆడిందే ఆటగా సాగుతోంది. రామగుండం నగరపాలక సంస్థలో 15వ ఆర్థిక సంఘం, పట్టణ ప్రగతి, ఎస్‌డీఎఫ్, ఎంపీ, ఎమ్మెల్యే నిధులు, వివిధ పరిశ్రమల నుంచి వచ్చిన సీఎస్ఆర్ నిధులు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ గ్రాంట్లకు సంబంధించి అభివృద్ధి పనుల్లో నాణ్యత పరిశీలించేందుకు థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్‌ను నియమించారు. రెండేళ్ల కాలపరిమితిపై ఒక ఏజెన్సీకి అప్పగించారు. ఏజెన్సీకి సంబంధించి కొన్ని నిబంధనలు ఉన్నాయి. థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీ రామగుండంలో నాణ్యత పరీక్షలకు ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలి. సంబంధిత ఏజెన్సీ సాంకేతిక సిబ్బంది అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన జరుపాలి. మెటీరియల్‌ను పరిశీలించి అంగీకరించిన తరువాతే కాంట్రాక్టర్లు పనులు మొదలుపెట్టాలి. ఏ రోజుకు ఆ రోజు 'టిబ్స్' తీసి 21రోజుల తరువాత రోజువారి టిబ్స్‌ను పరిశీలించాల్సి ఉంటుంది. సీసీ రోడ్లు పూర్తయిన తరువాత కోర్ కంటింగ్ చేసి స్ట్రెంత్ చెక్ చేయాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్ సర్టిఫై చేసిన పరిశ్రమలకు వెళ్లి కాంట్రాక్టర్లు కొనుగోలు చేసే పైపుల నాణ్యతను పరిశీలించాలి. కాంక్రీటు, సిమెంట్ మిశ్రమంలో ఎప్పటికప్పుడు పరీక్షించాల్సి ఉంటుంది. మంచినీటి పైప్‌లైన్లకు సంబంధించి కూడా పరిశ్రమలకు వెళ్లి పరిశీలించాలి. తరువాత వీరిచ్చే రిపోర్టు ఆధారంగా బిల్లుల చెల్లింపులు ఉంటాయి. ఈ నిబంధనలు ఏవీ రామగుండంలో పాటించడం లేదు. క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీకి సంబంధించిన ల్యాబ్ ఏర్పాటు చేయలేదు. పనులపైకి పరిశీలకు కూడా సంబంధిత ఏజెన్సీ సిబ్బంది వచ్చిన దాఖలాలు లేవు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులు పరిశీలించకపోవడంతో నాణ్యత లేని పైపులను కాంట్రాక్టర్లు గుర్తింపు లేని పరిశ్రమల నుంచి తెచ్చి వేస్తుండడంతో అవి కొన్నాళ్లకే శిథిలమవుతున్నాయి. ఇతర అభివృద్ధి పనుల విషయంలో కూడా ఇదే పరిస్థితి ఉంది.



## జగన్నాథపూర్ బోర్నపల్లి వంతెన నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరు

- సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

6 లో..



లోపలి పేజీల్లో...

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్



**గోదావరిఖని , జూన్ 21 (ప్రజాజ్యోతి)**
నిత్య యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అదనపుజిల్లాన్యాయస్థానంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు.భారతీయ సంప్రదాయంలో యోగ కు ఎంతో ప్రాముఖ్య ఉందని,యోగాతో మనదేశానికి ప్రపంచ గుర్తింపు వచ్చిందన్నారు.పెరిగిన బిజీ ప్రపంచంలో యోగాను ప్రతి ఒక్కరూ అలవర్చుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు.అనంతరం యోగ గురువు గడ్డం గణేష్ ఆధ్వర్యంలో యోగ ప్రాముఖ్యతను,ఆసనాల పై వివరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయకుమార్,క్రీడా,సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్,సీనియర్,జూనియర్ న్యాయవాదులు జాగిరి రాజయ్య,బల్మూరి అమరేందర్ రావు,ఏలేశ్వరం చంద్రమౌళి,ఆరే మధు,సీతాకారి చంద్రశేఖర్, కాదసి శేఖర్,దాదా సలాం,వరలక్ష్మి,లావణ్యతో పాటు న్యాయ వాద ఉద్యోగుల సంఘం నాయకులు ఆసరి శ్రీనివాస్,ఏ.ఓ శ్రీనివాసరాజు,సూపరింటెండెంట్ శ్రీధర్ పాల్గొన్నారు.

# చిన్న పత్రికలను ఆదుకోవాలి

## సమాచార శాఖ కమీషనర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

**జమ్మికుంట,జూన్21( ప్రజాజ్యోతి):**
రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక ను కోరారు. శనివారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుడితాడు బాపురావు, పద్మనాభరావు తదితరులు కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రధానంగా చిన్న పత్రికల యజమానులు, సంపాదకులు, విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను మామిడి సోమయ్య కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. గత సంవత్సరం కాలంగా ప్రభుత్వం నుంచి రావలసిన ప్రభుత్వ ప్రకటనల బిల్లులు రాకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదే



విధంగా ఆర్ ఎన్ ఐ గుర్తింపు పొంది రెగ్యులారిటీ ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్ చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు తదితర అనేక సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలకు సంబంధించి ఆమె అన్ని విషయాలపై సానుకూలంగా స్పందించారు..

## ప్రోవి లాజిక్ హార్డ్ వేర్ సంస్థను ప్రారంభించిన

# మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**జమ్మికుంట, జూన్21( ప్రజాజ్యోతి):**
నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు, సాంకేతిక నైపుణ్యం అవసరం. అందులో భాగంగా విద్యార్థులకు నైపుణ్యం అందించేందుకు అతి చిన్న వయసులోనే యువ ఎంటర్ప్రైన్ ప్రశాంతి చందా ప్రోవి లాజిక్ స్థాపించింది. మాదాపూర్ లో ఈ సంస్థ కార్యకలాపాలు మొదలయ్యాయి. ఈ సంస్థ కార్యాలయాన్ని శనివారం మల్కాజిగిరి బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ యువకుల నైపుణ్యం కోసం ఇలాంటి సంస్థలు స్థాపించడం చాలా ముఖ్యమని ఆయన కొనియాడారు. నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశం దానిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ కు సంబంధించిన ప్రతినిధులు, స్టూడెంట్ లో హాజరయ్యారు. విద్యార్థుల సాంకేతిక నైపుణ్యం పెంచడం, అధిక-నాణ్యత, పరిశ్రమ-సంబంధిత విద్యను అందించడానికి



ప్రోవి లాజిక్ స్థాపించబడింది. ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్ పూర్తి చేసినవారు ప్రోవి లాజిక్ లో ట్రైనింగ్ తీసుకోవచ్చు. ఇందులో ట్రైనింగ్ తీసుకున్న వారికి వివిధ సంస్థల్లో ఉద్యోగాలు కల్పిస్తారు. మేకింగ్ ఇండియాలో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో ఇలాంటి ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ల కోసం కేంద్ర ప్రభుత్వం సపోర్ట్ చేస్తా ఉంది. కేంద్ర ప్రభుత్వం కూడా సెమీ కండక్టర్స్ ను ప్రోత్సహిస్తోంది.. ఇందులో భాగంగా త్వరలో గుజరాత్ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ లాంటి రాష్ట్రాలలో మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ల ప్రోత్సాహానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొని బిజెపి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**కొనరావుపేట: జూన్.21(ప్రజాజ్యోతి)**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బిజెపి మండల శాఖ అధ్యక్షులు మిర్యాలకార్ బాలాజీ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించారు యోగ అనేది కేవలం వ్యాయామం కాదని అది మనస్సు శరీరం మరియు ఆత్మలకు ఏకం చేసే ఒక ప్రాచీన సాధన అని శారీరక ఆరోగ్యాన్ని మానసిక ప్రశాంతతను ఆధ్యాత్మిక వికాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు యువ క్రమం తప్పకుండా అభ్యసించడం వల్ల ఒత్తిడి తగ్గుతుందని ఏకాగ్రత పెరుగుతుందని నిద్ర మెరుగుపడుతుంద ని ఇది కేవలం అంతర్గత శక్తిని మేల్కొల్పి సానుకూల దృక్పథాన్ని కలిగిస్తుందని సూచించారు ప్రాణయామం శ్వాస నియంత్రణ ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచి నాడీ వ్యవస్థను ప్రశాంత పరుస్తుందని యోగా అనేది ఒక జీవనశైలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం నాయకులు బైరగాని సురేష్ గౌడ్ చింతల పరుశురాం బోయిని నరసయ్య చల్ల జితేందర్ రెడ్డి మహేష్ వికాస్ భాను రాజేందర్ రెడ్డి శంకర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## ఈ నెల 25న వరంగల్‌లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

### సిపిఐ(ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి నరేష్



**గోదావరిఖని , జూన్ 21 (ప్రజాజ్యోతి)**
వరంగల్ కేంద్రంలో ఈనెల 25న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి నరేష్ విజ్ఞప్తి చేశారు.శనివారం గోదావరిఖని పైలాన్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట 2026 కల్లా మావోయిస్టులను లేకుండా చేస్తామని ప్రకటించిందన్నారు.అమాయక ఆదివాసులతో పాటు మావోయిస్టు పార్టీ నాయకులను,కార్యకర్తలను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటివరకు జరిగిన బూటకపు ఎన్కౌంటర్లలో దాదాపు ఆదివాసులే ఎక్కువ భాగం ఉన్నారన్నారు.ప్రకృతి వనరులను ఖనిజ సంపదను స్వదేశీ,విదేశీ కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంగా ఈ హత్యాకాండ సాగుతుందన్నారు. ఆదివాసీలతో సహా మావోయిస్టు పార్టీ నాయకులను,కార్యకర్తలను నిర్మూలించే ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలని,కాల్పుల విరమణ ప్రకటించి మోడీ ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈనెల 25న వరంగల్ లో జరిగే సదస్సులో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సభ వాల్పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ,సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఐ.రాజేశం,ఎం. దుర్గయ్య, గుండేటి మల్లేష్,బతుకుల రాజన్న,ఎం.కొమురయ్య,ఎస్ ప్రసాదు,బొట్టు రవికుమార్,తిరుపతి పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**ఇల్లందకుంట,జూన్21( ప్రజాజ్యోతి):**



ఇల్లందకుంట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం అంత ర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఇల్లందకుంట రైతు వేదికలో యోగ ట్రేనర్ తో అందరికి యోగ శిక్షణ ఇప్పించారు. యోగ ద్వారా మానవుల ఆరోగ్యము, ఆయుష్షు మెరుగు పరుచుకోవచ్చని యోగ గురువు శ్యామ్ జీ తెలిపారు. ప్రతి రోజు ఉదయం లేదా సాయంత్రం యోగ చేసి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా దేశాలలో యోగా దినోత్సవం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల విజయ్ బాబు, గుత్తికొండ రాంబాబు, కొత్త శ్రీనివాస్,అబ్బిడి తిరుపతి రెడ్డి, కంకణాల సురేందర్ రెడ్డి,ఎండీ షఫీ, తాళ్ల పాపిరెడ్డి,నల్ల దేవేందర్ రెడ్డి, మురహరి గోపాల్,మట్ట పవన్ రెడ్డి, ఇంగ్లే రమేష్, చదువు సాయిరెడ్డి, మద్దూరి మల్లేష్,కొక్కుల దేవేందర్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, ఇరువాల రమేష్, శ్రీరాముల రమేష్,రవీందర్, స్వామి దాస్,శీలం సాయిప్రసాద్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



**కొనరావుపేట: జూన్.21(ప్రజా జ్యోతి)**

ప్రతిరోజు యోగ చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డా:కళ్యాణి అన్నారు యోగా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని నిజామాబాద్ రైతువేదికలో వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ యోగా ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతిరోజు యోగ సాధన వల్ల శారీరక ఆరోగ్యాన్ని మానసిక ప్రశాంతతను మరియు ఆధ్యాత్మిక వికాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు అలాగే వివిధ రకాల యోగ ఆసనాలు శరీరానికి బలం వశ్యత ప్రాణయామం శ్వాస నియంత్రణ ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచి నాడీ వ్యవస్థను ప్రశాంత పరుస్తుందని తెలిపారు ఇందులో యోగా శిక్షకులు అశోక్ పుష్పలత ఆశ వర్కర్లు జమున కరుణ అనురాధ సుజాత అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి శ్యామల పాల్గొన్నారు

## యోగాతో ఆరోగ్యంగా జీవించవచ్చు..

**మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి**

**జమ్మికుంట,జూన్21( ప్రజాజ్యోతి):**



ప్రతి ఒక్కరు యోగా చేయడం ఒక అలవాటుగా మార్చుకొని, తన జీవనశైలిలో ఒక మార్పు తెచ్చుకోవచ్చని మున్సిపల్ జి రాజిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సి.డి.ఎం.ఏ. ఆదేశాల మేరకు 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ యోగా డే ను పట్టణంలోని గీతా మందిర్ లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసం, ప్రతి అవయవం ఉత్తేజంగా పని చేస్తుందని, యోగ చేయడం వల్ల మానసిక, శారీరక ఉపశమనం కలుగుతుందన్నారు. యోగ చేయడానికి చిన్న, పేద అనే తేడా లేదని, ప్రతి ఒక్కరు యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం అందరితో కలిసి యోగాలో పాల్గొని యోగ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టర్ సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సిబ్బంది ఉస్మాన్ పాషా, జ్యోతి, మంజుల, క్రాంతి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మావోయిస్టు గాజర్ల రవి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపిటిసి

**జమ్మికుంట, జూన్ 21( ప్రజాజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ మారేడుమిల్లి భారీ ఎన్ కౌంటర్ లో మృతి చెందిన టేకుమాట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ఏఓబి స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేష్ కుటుంబ సభ్యులను జమ్మికుంట మండలం తనుగుల మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి కలిసి పరామర్శించారు.. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో గాజర్ల రవి సోదరుడు మాజీ మావోయిస్టు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ని వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, అమరుడైన గాజర్ల రవి చిత్రపటానికి పూలమాలలు వేసి, కన్నీటి జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పించారు.సమసమాజ స్థాపన కోసం పోరాటం చేసిన గాజర్ల రవి కి జోహార్లు అని,ఉన్న ఊరిని కన్న వాళ్ళని వదిలి ఈ సమాజమే నా తల్లిదండ్రులు అంటూ,సమాజ బానిస విముక్తి తన కర్తవ్యం అని అడవి బాట పట్టరన్నారని, సమాజ శ్రేయస్సు కోసం ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్ లో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో శాంతి చర్చలో పాల్గొని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్, అజయ్, సురేష్ పాల్గొన్నారు..

## ప్రొఫెసర్ జయశంకర్ జీవితం తెలంగాణ పోరాటానికి అంకితం

**- ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు - తెలంగాణ ఉద్యమకారుల ఫోరం - ఇల్లందకుంట**

**ఇల్లందకుంట,జూన్21( ప్రజాజ్యోతి):**

ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ప్రొపెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఉద్యమకారుల ఐక్యతా దివస్ గా జరుపుకోవాలని పిలుపుమేరకు వర్ధంతి వేడుకలు నిర్వహించామని తెలిపారు. ప్రొపెసర్ జయశంకర్ తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు జయశంకర్ అని, ఆయన జీవితం పుట్టుక తనది, చావు తనది, బ్రతుకంతా తెలంగాణది, అంతటి త్యాగంతో తెలంగాణ సాధన పోరాటానికి గొప్ప సిద్ధాంత కర్తగా గొప్ప స్ఫూర్తిని అందించిన గొప్ప త్యాగ ధనుడు జయశంకర్ అని కొనియాడారు.వారి ఆదర్శంతో ఉద్యమకారులంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకుంటామని అన్నారు.గత ప్రభుత్వాలు ఉద్యమకారులను నిర్లక్ష్యం చేశారని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల అంశాన్ని ఆరు గ్యారంటీల్లో చేర్చి గౌరవించిందని ఆ హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి వారికి సముచిత గౌరవం ఇవ్వాలని, ఎటువంటి తాత్సారం చేయకుండా పెన్షన్ ఇంటి స్థలాలు వెంటనే అమలు



చేయాలని కోరారు.ఉద్యమాకారులంతా ఐక్యంగా ఉండి, సమాజ శ్రేయస్సు కోసం పని చేస్తూనే ఉద్యమకారుల హక్కుల సాధనకు, సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలని, ఆచార్య జయశంకర్ సార్ పోరాట స్ఫూర్తితో తెలంగాణ ఆకాంక్షలను సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కనవేనా శ్రీనివాస్ యాదవ్, ఆరే రమేష్ రెడ్డి, రావుల రాజబాబు, పెద్ది కుమార్, మాదారపు రత్నాకర్,వంగ రామకృష్ణ, గంగారపు మహేష్, కారింగుల రాజేందర్, బిజిగిరి శ్రీకాంత్, గైకోటీ రాజు, అకినపల్లి వెంకటేష్, ఉప్పు దుర్గయ్య, బైరెడ్డి రవీందర్ రెడ్డి, రామ్ రవి, రాజేరు, మల్లేష్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం,ఒత్తిడి నుండి విముక్తి

**కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్ క్రైం,జూన్ 21,ప్రజాజ్యోతి:**

యోగా ద్వారా మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని, ఎంఆరోగ్యం చేకూరి ప్రశాంత జీవితాన్ని గడపవచ్చని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం అన్నారు.ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో దినచర్యగా మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో,ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సహకారంతో కరీంనగర్ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ పోలీసులకు శారీరక, మానసిక ఒత్తిడులు అధికంగా ఉంటాయని,వాటిని అధిగమించడానికి యోగా అభ్యసించడం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.చేసే పనిపై శ్రద్ధ



పెంచుకోవడానికి,మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగా ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు,తెలంగాణ పోలీసు యాంటీ నార్కోటిక్ బ్యూరో వారి మిషన్ పరివర్తన్ లో భాగంగా, జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించనున్న మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు విజయ్ కుమార్, వేణుగోపాల్, ఇన్‌స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి, శ్రీలత, సదన్ కుమార్,రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి, సురేష్ లతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా ట్రైనర్లు జి.ఎస్. అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన నాయకుడు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

## కౌశిక్ రెడ్డి అరెస్టును ఖండించిన పింగిలి రమేష్



**జమ్మికుంట,జూన్21( ప్రజాజ్యోతి):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని శుక్రవారం అర్ధరాత్రి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో వరంగల్ జిల్లా సుబేదారి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఓటు వేసి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించారని తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాడని అలాంటి వ్యక్తిపై రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు. అతి చిన్న వయసులోనే ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్పుగా ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన కౌశిక్ రెడ్డి నిరంతరం ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడడం చూసి ఇది నచ్చని అధికార పార్టీ కౌశిక్ రెడ్డి పై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఇలాంటి కేసులకు కౌశిక్ రెడ్డి భయపడడని అన్నారు. కౌశిక్ రెడ్డి ఒక్కడు కాదని ఆయన వెంట హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలతోపాటు నాయకులు పార్టీ అధిష్టానం ఆయన వెంట ఉందన్నారు. బేషరతుగా ఆయన పై పెట్టిన కేసులను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో మరో ఉద్యమం తప్పదని ఆయన అన్నారు..

# ప్రభుత్వ భూమి అక్రమ లేఅవుట్ పై అధికారులు విచారణ

**జమ్మికుంట, జూన్21( ప్రజాజ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 431 లో 6ఎకరాల 30 గుంటల భూమి ఉండగా ఇందులో కొందరు రాజకీయ ముసుగులో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ లేఅవుట్ ప్లాట్స్ చేసి విక్రయాలు చేస్తున్నారని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న శనివారం ఆరోపించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబ్జాదారుల ను విచారణ జరిపి ప్రభుత్వ భూమిని భూకబ్జా దారుల నుండి కాపాడాలని కోరుతూ స్థానిక సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన రెవెన్యూ అధికారులు శనివారం జమ్మికుంట తహశీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యానారాయణ, సర్వేయర్ మనోజ్ రావు స్థల పరిశీలన చేసి వారం రోజుల లోపు ప్రభుత్వ భూమి సర్వే



నెంబర్ 431 లో ఎంత భూమి ఉందాలో నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు సర్వే కాపీ సమర్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మైనారిటీ నాయకుల సలీమ్ స్థానికులు పాల్గొన్నారు.

# రచ్చబండ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలుపై కృషి



**జమ్మికుంట, జూన్21( ప్రజాజ్యోతి):** భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలనలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం శక్తి కేంద్రం పరిధిలోని రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా పర్యావరణ పరిరక్షణ సహ కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం పేద ప్రజల కోసం పండిత్ దీన్ దయాల్ ఆశయాలకు అనుగుణంగా ఉచిత రేషన్ బియ్యం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, విధి వ్యాపారుల కోసం ముద్ర లోన్, పర్యావరణ పరిరక్షణ కోసం హరితహారం, నిరుద్యోగుల కోసం మేకిన్ ఇండియా అనేక పథకాలను అందిస్తూ మరియు ఈ పథకాలను ప్రజలు చేరే విధంగా అందరం కృషి చేయాలని అప్పుడే వారి పరిపాలనకు స్వార్థత ఏర్పడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు పొన్నగంటి రవికుమార్, తాటి కంటి మల్లేశం, రావుల మహిపాల్, తాటిపల్లి తిరుపతి గౌడ్, దాసరి నర్సయ్య, నాయకులు ఆకుల పోచయ్య, చేర్యాల విజయ్, దేవులపల్లి నవీన్, పొన్నగంటి సతీష్, వెంకటేశ్వర్లు, బీట్ల సంధ్య, రాజు, నరేష్, అనుమండ్ల సాంబయ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, జూన్21( ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, ఎన్ ఎస్ ఎస్ అధ్యక్షతన , ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. పట్టణానికి చెందిన యోగా గురువు కోడిగూటి మొగిలయ్య హాజరై కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి యోగ ఆసనాలను చేయించారు. వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ యోగతోనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. నిత్య జీవితంలో యోగ చేయడం వల్ల మానసికంగా, శారీరకంగా ఆరోగ్యం పొందుతామన్నారు. కాగా, ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. అనంతరం యోగా గురువు మొగిలయ్యను కళాశాల అధ్యాపకుల సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ డా. ఓదెలు కుమార్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. కె. రాజేంద్రం, డా. కె.గణేష్, వి.కిరణ్ కుమార్, డా.రవి, ఎల్. రవిందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆపదలో అండగా సీఎం సహాయనిధి

### మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి

**కరీంనగర్ టౌన్,జూన్ 21,(ప్రజాజ్యోతి):**



పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తోందని మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ అన్నారు. శనివారం ఆదర్శనగర్ లో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని,కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందొచ్చని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు గుండు సరిత,ఆరేపల్లి రాజేశ్వరి,మొహమ్మద్ హామీదాభానులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్కు కృతజ్ఞతలు తెలిపారు,

# విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



**కోనరావుపేట:జూన్. 21(ప్రజా జ్యోతి)** విద్యుత్ షాక్ కు గురై పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని సుద్దాల గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే సుద్దాల గ్రామానికి చెందిన కుడుకల లింగయ్య రోజు మాదిరిగానే తన గేదెలను గ్రామ చెరువు సమీపంలో మేతకు వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంటు పోల్ సపోర్ట్ వైర్ కు తగిలి గేదె విద్యుత్ షాక్కు గురైంది. రైతు గమనించే లోపే గేదె మృతి చెందడంతో బాధిత రైతు బోరున విలపించాడు సుమారు రూ. 90 వేలు నష్టం జరిగిందని వాపోయాడు. నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

# టియుడబ్ల్యూ ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు బాలే శివప్రసాద్‌కు ఘన సన్మానం

**కాల్వశ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 21** కాల్వశ్రీరాంపూర్ శ్రీరాంపూర్ మండల సూర్య దినపత్రిక విలేఖరి బాలే శివప్రసాద్ ను టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ కుమార్ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి మాజీ సర్పంచులు నాగార్జున్ రావు ఆడెపు రాజు బైరం రమేష్ శ్యామ్ రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు నిదానపురం దేవయ్య మాజీ ఎంపిటిసిలు మా దాసి సువర్ణ రామచంద్రం జెట్టి దేవేందర్ బి ఆర్ ఎస్ నాయకులు కుమార్ యాదవ్ సారంగపాణి ఎండి ఇబ్రహీం బొమ్మ శ్రీనివాస్ బర్ల తిరుపతి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి

**జమ్మికుంట, జూన్21( ప్రజాజ్యోతి):**
జమ్మికుంట పట్టణం కొత్తపల్లి రైల్వే గేట్ వద్ద శనివారం ఉదయం 55-60 సంవత్సరాల గుర్తుతెలియని మహిళ రైలు పట్టాలు దాటుతుండగా దురంతో ఎక్స్ప్రెస్ ఢీకొని మృతి చెందింది. శరీరం ముక్కలై కాళ్లు పట్టాలపై, తలఇంజిన్లో ఇరుక్కుపోయింది. ఎరుపు-మెరూన్ చీర ధరిస్తున్న ఆమె వద్ద ఎలాంటి గుర్తింపు లేదు. శవాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు. సమాచారం 9949304574, 87126586045 తెలియజేయాలని పోలీసులు కోరారు.

## గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీరే

**ఈ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంది**

**బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్**

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 21



గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీరే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ సమస్యలను పరిష్కరించడం లేదని బిజెపి మండల అధ్యక్షుడు చిగురువేరి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ శంకర్కు శనివారం రోజున వినతి పత్రాన్ని సమర్పించారు భూభారతిలో రైతుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఉప్పుల డాక్టర్ యు కుమార్ కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు చెర్లంచ తిరుపతి గరుడ కిషన్ పూరెల్ల దిలీప్ దాసరి కృష్ణ కొమ్ము రాజేందర్ ఎనగందుల సంతోష్ బిజెపిపార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

**కొనరావుపేట: జూన్.21(ప్రజాజ్యోతి)**



తెలంగాణ సాధన పోరాటానికి గొప్ప సిద్ధాంతకర్తగా గొప్ప స్ఫూర్తిని అందించిన త్యాగుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాల వేశారు ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి గంగసాని రమణారెడ్డి యాసరాజ్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

## యోగతో మనిషి ఆరోగ్యంగా ఉంటారు

**పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ న సిర్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 21**
ప్రతి దినం యోగ చేయడంతో మనిషి ఆరోగ్యంగా ఉంటారని క్రిసెంట్ పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నజీర్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొ నీ యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు యోగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పి ఈ టి నరేష్ ఉపాధ్యాయులు నిహారిక మమత లత శ్రీ లక్షిత మోహన్ మల్లేశం ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కనగర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో పుస్తకాల పంపిణీ

**కోనరావుపేట: జూన్.21(ప్రజాజ్యోతి)**
మండలంలోని కనగర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో కొనరావుపేట సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధన లభిస్తుందని అలాగే ప్రభుత్వ పరంగా అందిస్తున్న ఉచిత సౌకర్యాలు విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండించిన బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు జేకే

**జమ్మికుంట, జూన్21( ప్రజాజ్యోతి):**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని శుక్రవారం రాత్రి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు పాలన గాలికి వదిలేసి, ప్రజాసంక్షేమం మరిచి పోయి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకున్నదని బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు జేకే ఆరోపించారు..రైతుల నుండి ప్రజా ప్రతినిధుల వరకు కేసుల పేరిట అందర్నీ వేధిస్తూ రాక్షసానందం పొందుతున్నదని అన్నారు.ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే రేవంత్, ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని గుర్తు చేస్తున్నడని, ఉదేశ్య పూర్వకం గానే అరెస్ట్ చేసి పోలీస్ రాజ్యం తో బెదిరింపులకు గురించేస్తుందని విమర్శించారు..కేసులు, అరెస్టులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కొత్త కాదు వైఫల్యాలను నిలదీస్తాం,.. ప్రజల తరుపున కొట్లాడడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని అన్నారు..అక్రమంగా అరెస్ట్ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిగారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలే శివ ప్రసాద్ కు సన్మానం

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 21
కాల్వ శ్రీరాంపూర్ మండల సూర్య దినపత్రిక విలేకరి శివప్రసాద్ కు జిల్లా ఉపాధ్యక్ష పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం రోజున ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి వడ్నాల శ్రీనివాస్ నిదానపురం దేవయ్య జక్కబోయిన కనకయ్య దాసరి రాజయ్య బర్ల తిరుపతి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు



## లోటస్ పాండ్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, జూన్21( ప్రజాజ్యోతి):**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ యోగ అనేది శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు ఎంతో గానో ఉపయోగపడుతుందని, విద్యార్థులు ఒత్తిడి తట్టుకోవడానికి, మానసిక ధైర్యానికి ఉపయోగపడుతుందని సైంటిఫిక్ గా నిరూపించబడిందని అన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఉదయం వేళలో యోగాసనాలు వేసి తమ ఆరోగ్యాన్ని తానే కాపాడుకోవాలని, జ్ఞాపకశక్తి ని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## టిపిటిఎల్ఎ ఆధ్వర్యంలో ప్రైవేటు ఉపాధ్యాయునికి సన్మానం



**జమ్మికుంట,జూన్21 (ప్రజాజ్యోతి):**
జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాలలో టీపీటీసీఎల్ఏ అధ్యక్షుడు రహమాన్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల, లెక్చరర్ల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రహమాన్ ఖాన్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ప్రైవేటు కళాశాలలో పనిచేసే లెక్చరర్ల సమస్యల సాధనకై అందరం కలిసికట్టుగా పనిచేయాలని ప్రభుత్వ ఆదేశానుసారం ప్రభుత్వ పనిదినాలలో మాత్రమే పనిచేయాలని శ్రమ దోపిడికి గురికాకుండా అందరం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.. యూనియన్ కి సంబంధించిన బ్యాంక్ అకౌంట్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ సభ్యత్వాల నమోదు ఐడి కార్డుల జారీకి సంబంధించిన అంశాలపై సభ్యులకు చర్చించారు. యూనియన్ సభ్యులు తెలిపిన వివిధ సూచనలు సలహాలు మేరకు భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. టిపిటిఎల్ఏ యూనియన్ సభ్యులు విద్యోదయ పాఠశాలలో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ ధనుంజయ్ విద్యోదయ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా నియమితులైన సందర్భంగా యూనియన్ సభ్యులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు.. ఈ కార్యక్రమంలో టిటిడిఎల్ఏ సభ్యులు పాల్గొన్నారు.

# జగన్నాథపూర్ బోర్నపల్లి వంతెన నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరు

**-సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి.**





**జగిత్యాల రూరల్, జూన్ 21, (ప్రజాజ్యోతి):** రాయికల్ మండలం జగనాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణం కోసం 17.50 కోట్ల నిధులు మంజూరుకు జీ ఓ 207 ఉత్తర్వులు జారీ చేయడంపై జీవన్ రెడ్డి హర్షం ప్రకటించారు. దశాబ్దాల గిరిజనుల కల నెరవేరింది అని జీవన్ రెడ్డి అన్నారు.బోర్నపల్లి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేపించిన ఎస్సీ ఎస్టీ మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ను కలిసి జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జగన్నాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణం ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఎస్సీ ఎస్టీ మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు లేఖ ధార విన్నవించడంతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగన్నాథపూర్ బోర్నపల్లి వంతెన నిర్మాణం కోసం 17.50 కోట్ల నిధులు మంజూరు చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాయికల్ మండలంలోని నూరు శాతం గిరిజన ప్రాంతమైన జగన్నాథపూర్ గ్రామ ప్రజలు ఏళ్ల తరబడి వంతెన నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారని, జగన్నాథ్ పూర్ బోర్నపల్లి వంతెన నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేయడంతో దశాబ్దాల గిరిజనుల కల నెరవేరింది వంతెన నిర్మాణంతో పాటు గిరిజన ఆవాస ప్రాంతాల వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయనున్నారు. జగన్నాథపూర్ బోర్నపల్లి గ్రామాల మధ్య వంతెన నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి తోపాటు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేశారని అన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితోపాటు,మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్యకరమైన జీవితానికి మొదటి మెట్టు యోగ



**జగిత్యాల,జూన్ 21, (ప్రజాజ్యోతి):** ప్రతి సంవత్సరం జూన్ 21న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారు. యోగా అనేది భారతదేశపు ప్రాచీన సంప్రదాయంలో జన్మించిన ఒక అనన్యమైన మనో–శారీరక సాధన విధానం. ఇది కేవలం వ్యాయామ పద్ధతి మాత్రమే కాకుండా, జీవిత నడకకు మార్గదర్శకంగా నిలుస్తుంది అని డాక్టర్ గంప విజయ్ కుమార్ తెలిపారు. యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ గంప విజయకుమార్ మాట్లాడుతూ.**యోగా దినోత్సవ ఆవిర్భావం:**2014లో భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదించిన అనంతరం, 2015 నుంచి జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించబడింది. ప్రపంచంలోని 175 దేశాలు ఈ ప్రతిపాదనకు మద్దతు ఇచ్చాయి. జూన్ 21 సుదీర్ఘమైన దినమని భావిస్తూ, ఇది ఉత్తరాయణ మార్గం ప్రారంభమైనప్పటికీ ప్రత్యేకమైన రోజు.**యోగా యొక్క ప్రాముఖ్యత:**శారీరక ఆరోగ్యం: శరీరానికి లావు తగ్గించడం, ధృడత్వం పెంచడం, శ్వాసక్రియ మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంపొందించడం. మానసిక ప్రశాంతత: ఉక్కిరిబిక్కిరి, డిప్రెషన్, ఆందోళన తగ్గించడం.**ఆధ్యాత్మిక అభివృద్ధి** మనస్సు, శరీరం, ఆత్మ మధ్య సమతుల్యతను నెలకొల్పడం.దినచర్యపై ప్రభావం: స్థిరమైన మనస్సు, ఓర్పు, సహనం, శ్రద్ధ పెరుగుతుంది.**ప్రతి సంవత్సరం థీమ్:**ప్రతి యోగా దినోత్సవానికి ఓ ప్రత్యేకమైన థీమ్ను నిర్ణయిస్తారు. 2025 యోగా దినోత్సవం థీమ్: “ అంటే వ్యక్తిగత ఆరోగ్యం %ం% సమాజ మేలు కోసం యోగా.**భారతదేశంలో యోగా దినోత్సవ వేడుకలు:**పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, పార్కులు, ఆర్మీ, నేవీ, పోలీస్ దళాలు %-% అన్ని వర్గాల్లో యోగా శిబిరాలు నిర్వహించబడతాయి.ప్రధానమంత్రి సహా ప్రముఖులు యోగా కార్యక్రమాల్లో పాల్గొంటారు.ప్రజలకు యోగా శిక్షణ ఇవ్వడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంయోగా చేస్తున్నప్పుడు తీసుకోవలసిన **జాగ్రత్తలు:**

1. ఉదయం ఖాళీ కడుపుతో చేయాలి.
2. శరీరానికి తగిన స్థాయిలో మాత్రమే ఆసనాలు చేయాలి.
3. గుండె, ఊపిరితిత్తుల, నరాల సమస్యలు ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవాలి.
4. శాంతమైన వాతావరణం, శుభ్రమైన ప్రదేశం అవసరం.
5. మానసికంగా ప్రశాంతంగా ఉండాలి.

**యోగా విభాగాలు:**ఆసనాలు: శారీరక స్థిరత్వానికిప్రాణాయామం: శ్వాస నియంత్రణకుధ్యానం: మానసిక శాంతి కోసంధారణ, ధ్యాన, సమాధి: ఆధ్యాత్మిక స్థితి అభివృద్ధికియోగా నుండి లాభాలు:డయాబెటిస్, బీపీ, ఊబకాయం నియంత్రణఒత్తిడి తగ్గింపుమేధస్సు వికాసంమానసిక స్థైర్యం, శక్తి, ధైర్యం **ముగింపు:**యోగా అనేది ఆరోగ్యమంటే కేవలం వ్యాయామం కాదు, ఇది జీవన విధానమని గుర్తించాలి. ప్రతి ఒక్కరూ రోజు కనీసం 30 నిమిషాలు యోగా చేయడం ద్వారా తమ జీవితాన్ని శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా మార్చుకోవచ్చు. యోగా దినోత్సవం సందేశం – “స్వస్థతా స్వయం చేతనే సాధ్యము”.

# జగిత్యాలలో నేడు విద్యుత్ సరఫరా బంద్

**జగిత్యాల టౌన్,జూన్ 21, (ప్రజాజ్యోతి):** జగిత్యాల టౌన్ 2 పరిధిలోని 11 కేవీ ఫీడర్లు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఆదివారం ఉదయం 8–30 గంటల నుంచి 10–30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జగిత్యాల డీఈ రాజిరెడ్డి తెలిపారు. ధర్మపురి బైపాస్ రోడ్డు, విద్యానగర్, సీతారాం నగర్, మైసమ్మ గడ్డ, అశోక్ నగర్, పాత బస్టాండ్, గొల్లపల్లి రోడ్డు, రఘురాములకోట ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

# మెప్మా ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్



**జగిత్యాల టౌన్, జూన్21, ప్రజాజ్యోతి:** జగిత్యాల పురపాలక శాఖ, మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా 2025జూన్21 శనివారం రోజున స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఈ ఫెస్టివల్ ని మున్సిపల్ కమిషనర్ స్పందన ప్రారంభించారు ఈ సందర్భంగా స్వయం సహాయక గ్రూపు మహిళలు ఆరోగ్యానికి మేలు చేసే విధంగా తయారు చేసిన స్ట్రీట్ ఫుడ్, పిండి వంటలను ప్రదర్శించడంతో మంచి స్పందన వచ్చింది. ఇందులో మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దెర డబ్బులు ఇవ్వకపోవడంతో మహిళపై దాడి

**శాయంపేట జూన్ 21:** ప్రజా జ్యోతి : ఉద్దెర డబ్బుల విషయంలో మహిళపై దాడి చేసిన ఘటన పత్తిపాక గ్రామంలో చోటుచేసుకుంది. సీఐ రంజిత్ రావు తెలిపిన వివరాల ప్రకారం పత్తిపాక గ్రామానికి చెందిన చిట్టి రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ఫ్లైవుడ్ షాప్ లో 1లక్ష, 59 వేల ఫ్లైవుడ్ సామాను ఉద్దెర తీసుకున్నాడు. ఈ డబ్బులను అడగడానికి అన్నవేని పాపయ్య మరి కొంతమంది చిట్టిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లగా, వారి ఇంటి వద్ద వారి భార్య అయిన చిట్టిరెడ్డి వాణి ఒంటరిగా ఉండగా అనుమతి లేకుండా ఇంట్లోకి చొరబడి వాణిని నానా బూతులు తిడుతూ చేతితో గుద్దారు. డబ్బులు కట్టాలి లేకపోతే చంపుతామని బెదిరించారు. ఈ మేరకు చిట్టిరెడ్డి వాణి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అన్నవేని పాపయ్యతో పాటు మరి కొంతమందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ములుగులో ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు

**- హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, బిజెపి ములుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆంథోనీస్ స్కూల్లో భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా శాఖ,హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హార్ట్ ఫుల్ నెస్ శ్రీ రామచంద్ర మిషన్ సంస్థ శిక్షకురాలు ఒద్దాల మాధవి హాజరై ఈ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి యోగ సాధన ధ్యానం చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..యోగ ధ్యానం ప్రతి ఒక్కరికి నిత్య జీవితంలో అవసరమని, ప్రతిరోజు ఉదయం వేళలో కొంత సమయాన్ని కేటాయిస్తూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలని,యోగ చేయడం వలన పలు రకాల వ్యాధులు రావని, ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు.యోగ చేయడం వలన వారి ఆయుష్షు పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు.యోగ మనిషి శరీరానికి ఆరోగ్యాన్ని, మనస్సుకు శాంతిని, ఆధ్యాత్మికంగా ఎదుగుదలకు మార్గదర్శకం. భారతీయ సంస్కృతిలో యోగాకు ఉన్న ప్రాధాన్యం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడానికి కృషి చేశాడని అన్నారు.ఈ సందర్భంగా హార్ట్ ఫుల్ నెస్ సంస్థకు సంబంధించిన శిక్షకులు ఒద్దాల శ్రీనివాస్, పడమటింటి నగేష్, అభ్యాసకులు మాకుల సంతోష్,కృష్ణ,సంగ రంజిత్, కుమార్,యోగా దే జిల్లా కన్వీనర్ గాదం కుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి,ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్,గుగులోతు స్వరూప,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవింద్రాచారి,జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్,రవి రెడ్డి,ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శులు రాజ్ కుమార్, పవన్,హేమాద్రి,శ్రీహరి,పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎర్ర రాజేందర్

**కోరుట్ల జూన్ 21 ప్రజాజ్యోతి ప్రతినిధి:**కోరుట్ల పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఎర్ర రాజేందర్ నియమితులయ్యారు. బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎర్ర రాజేందర్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ పటిష్టతకు శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## యోగా మానసిక,శారీరక ఒత్తిళ్లను దూరం చేస్తుంది

**-కళాశాల ప్రిన్సిపాల్ వేణు**



**కొడిమ్యాల,జూన్ 21,(ప్రజాజ్యోతి):**
అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా డేను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వేణు మాట్లాడుతూ..నిత్యం యోగా చేయడం విద్యార్థులు అలవాటు చేసుకోవాలని,మానసిక శారీరక ఒత్తిళ్లను యోగా దూరం చేస్తుందనే తెలిపారు.యోగా మాస్టర్ భాస్కర్ విద్యార్థులతో పాటు అధ్యాపకుల చేత పలు యోగాసనాలు వేయించి యోగా ప్రాముఖ్యతను వివరించాడు.ఎన్ఎస్ఎస్ప్రోగ్రాంఆఫీసర్తిరుపతి,అధ్యాపకులు,విద్యార్థుల పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ప్రజా జ్యోతి జగిత్యాల జిల్లా జూన్ 21 :** గీతా విద్యాలయం ఉన్నత పాఠశాల వాణి నగర్ లో యోగాచార్యులు మేడిశెట్టి రమేష్ సమక్షంలో విద్యార్థిని విద్యార్థులకు యోగాసనాలు నేర్పించడం జరిగింది. యోగ విశిష్టత గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది



యోగా చేయడం వల్ల శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా పెంపొందుతుంది ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి లక్ష్మణరావు, కమలాకర్ రావు, అరుణ్ కుమార్, శివకుమార్, దేవయ్య, రంజిత్ కుమార్ ఆచార్యులు, మాతాజీలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి పుష్పగుచ్చం అందజేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల,జూన్ 21, (ప్రజాజ్యోతి):**
హైదరాబాద్ లోని సచివాలయంలో శనివారం రోజున బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ,ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.

# జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్న కాంగ్రెస్ నేతలు- నివేదిత వృద్ధాశ్రమంలో బియ్యం పండ్లు పంపిణీ**

**- కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**



**కోరుట్ల జూన్ 21 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
జనహృదయ నేత ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామీ దేవాలయ మాజీ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కేకు కట్ స్వీట్లు పంపిణీ చేపట్టారు అనంతరం తిరుమల గంగాధర్ మాట్లాడుతూ జువ్వాడి కృష్ణారావు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు అనంతరం నివేదిత వృద్ధాశ్రమంలో 25 కేజీల బియ్యం పండ్లు పంపిణీ చేపట్టారు ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఎ నయీం, పేస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి, నాయకులు పుప్పాల ప్రభాకర్ ,ఎంబేరి నాగభూషణం,మ్యాకల నర్సయ్య,నజ్జు, దండవేణి వెంకట్, చిలివేరి విజయ్, యతిరాజం నర్సయ్య ,కటుకం దివాకర్, ఏఆర్ అక్బర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ,చిట్ మెల్లి రంజిత్, తెడ్డు విజయ్, మచ్చ కవిత ,ఎంబేరి సత్యనారాయణ, సైదు గంగాధర్, చిట్యాల లక్ష్మీనారాయణ, సోహెల్, ముల్క ప్రసాద్, మ్యాదరి లక్ష్మణ్, దర్శనం రాజు, నంతాబాద్ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం చేసిన పోలీస్ సిబ్బందికి ప్రశంస పత్రాలు అంద చేసిన జిల్లా జడ్జి రత్న పద్మావతి

**జగిత్యాల టౌన్,జూన్ 21, (ప్రజాజ్యోతి):**
రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి 2025 జూన్ 14 శనివారం రోజున నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో 2500 కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ వారిని జిల్లా జడ్జి రత్న పద్మావతి అభినందించారు .శనివారం రోజు జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి రత్న పద్మావతి మాట్లాడుతూ పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది ఎంతో కష్టపడి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన బార్ అసోసియేషన్,



పోలీస్ అధికారులను,సిబ్బందిని అభినందిస్తూ రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో పని చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్. అదనపు జిల్లా జడ్జి ఎస్. నారాయణ, సెక్రటరీ లీగల్ సెల్ జగిత్యాల వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ,ఇతర న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్యక్షులు, జగిత్యాల జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ప్రపంచానికి అందించిన గొప్ప వరం యోగా

**జగిత్యాల టౌన్, జూన్21, ప్రజాజ్యోతి:**
భారతదేశం ప్రపంచ మానవాళికి అందించిన గొప్ప వరం యోగ అని ప్రముఖ వైద్యులు, ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాత్ని శంకర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను వాల్మీకి ఆవాసం సేవా భారతీయ ఆధ్వర్యంలో స్థానిక గీత విద్యాలయం మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రపంచవ్యాప్తంగా సుమారు 180 దేశాలలో యోగ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. యోగ సాధన వల్ల శారీరక, మానసిక ఒత్తిడి దూరమై మనిషి ఆరోగ్యకరంగా జీవించగలుగుతారని తెలిపారు. యోగ సాధనలో శ్వాసను నియంత్రించడం ద్వారా మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజుకు పెరుగుతుందని దీనికి యోగ ద్వారా చక్కటి పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రపంచ మానవాళికి భారతదేశం అందించిన గొప్ప ఆరోగ్య కరదీపిక యోగ అని అన్నారు. ప్రతి ఒక్కరూ నిత్య



జీవితంలో యోగను భాగస్వామి గా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు డాక్టర్ గుండేటి ధనుంజయ, గడ్డం పూర్ణిమ, ఆవాస కమిటీ సభ్యులు ఎన్నమనేని అశోకరావు, బెజ్జంకి సంపూర్ణాచారి, తుంగూరి సురేష్ మల్లేశం, బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, నాయకులు దివాకర్, రాగిళ్ల సత్యనారాయణ, శంకర్, గాధాసు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ ఫుల్ నేస్ మెడిటేషన్ వారి ఆధ్వర్యంలో యోగ దినోత్సవం



**జగిత్యాల,జూన్ 21, (ప్రజాజ్యోతి) :**
జగిత్యాల పట్టణంలో హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ వారి ఆధ్వర్యంలో యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగ ట్రైనర్ కస్తూరి కృష్ణ మాట్లాడుతూ మన యోగాన్నిప్రపంచమానవులందరూనేర్చుకుంటున్నారు.అభ్యసిస్తున్నారు. ప్రయోజనాలు పొందుతున్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సాధించుకోవడానికి, ఆయుష్షును పెంచుకోవడానికి యోగాను మించింది. లేదని పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. యోగాతో ఒత్తిడి దూరమవుతుంది. ఆరోగ్య సమస్యలు చాలావరకు తగ్గిపోతాయి. యోగాకు వస్తున్న ప్రాచుర్యం, పెరుగుతున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని 2014 సంవత్సరం నుంచి ప్రపంచ దేశాలన్నీ జూన్ 21న యోగదినోత్సవాన్ని పాటిస్తున్నాయి.మానవ జీవితానికి పరమౌషధం యోగం. వైద్య విజ్ఞాన శాస్త్రాలు సైతం యోగాకు యోగ్యతా పత్రం ఇచ్చాయి. యోగ ఒక సమగ్ర జీవన విధానం. ఇందులో అనేక ప్రక్రియలు ఉంటాయి. ప్రాణాయామంతో పాటుగా అనేక భౌతిక పద్ధతుల ద్వారా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచటానికి ఇవి దోహదం చేస్తాయి. అయితే యోగ అంటే ఆసనాలతో సరిపెట్టుకోవడం కాదు. ఇది వ్యక్తి జీవితంలో సంభవించే విప్లవం. అప్పటివరకూ స్తబ్దుగా, నిర్లక్ష్యంగా జీవించిన వారు క్రమశిక్షణను పాటించటం, అస్తవ్యస్తంగా ఉన్న జీవనవిధానాన్ని సరి చేసుకోవటం. జీవన సమతౌల్యానికి యోగాన్ని మించింది లేదు.యోగ అంటే తదేక ధ్యానం. మేలిమి జీవనానికి ఉపాయం. శాంతి సంతోషాల కూడిక. ఓర్పు నేర్పుల కూర్పు. అన్ని విధాలా కవచం. నిత్యజీవితంలో విశేషమైన చక్కని యత్నం. అపూర్వం, అపురూపమూ అయిన ప్రాప్తి. ఆత్మసంబంధ పరిజ్ఞానంతో పాటు మనిషి తనమీద తానే అదుపు సాధించుకోగల ప్రక్రియ. అన్నింటికంటే మించి ఆధ్యాత్మిక పరమోన్నతి కలిగించే విద్య, శాస్త్రం, కళ – యోగా.యోగమంటే ఇంద్రియాల్ని వశం చేసుకుని, మనస్సుని ఈశ్వరుడి మీద కేంద్రీకరించటం అని అర్థం చెప్పుకోవచ్చు. అంతేకాకుండా యోగమంటే సాధన, అదృష్టం కూడా. మొత్తంమీద మనిషిని ఒక క్రమబద్ధమైన జీవన విధానానికి అలవాటు చేసే సాధనా వ్యవస్థగా యోగాన్ని చెప్పవచ్చు. మనిషిలో అనేక మానసిక శక్తులు ఉంటాయి. ఇవన్నీ వివిధ కోణాల్లో, విభిన్న పద్ధతుల్లో పనిచేస్తుంటాయి. ఇలాంటి అపురూప శక్తుల్ని ఏకం చేసి, వాటిని సామన్యస్థితిలోకి తీసుకురావటం.అంతిమంగా ఆత్మను పరమాత్మలో లయం చెయ్యటం ప్రధానాంశాలుగా యోగసాధన జరుగుతుంది. భారతీయ తత్త్వశాస్త్రంలోని ఆరు దర్శనాల్లో యోగ దర్శనం ఒకటి. దీనిని రచించినవారు పతంజలి. యోగ సూత్రాల ప్రకారం యోగం. అంటే చిత్తవృత్తి నిరోధం. అభ్యాస వైరాగ్యాల వలన చిత్తవృత్తులను నిరోధించటం సాధ్యమవుతుంది. మానవుని శారీరక, బౌద్ధిక, ఆత్మిక కోణాలన్నింటినీ సమగ్రంగా సంయోగపరచడం కుదురుతుంది. స్థిరమైన, సంతృప్తికరమైన జీవితాన్ని సాధించేందుకు, ఆధ్యాత్మికంగా ఈశ్వరునితో ఏకమయ్యేందుకు దోహదం చేస్తుంది. యోగశాస్త్రం.ప్రాచీన గ్రంథాలన్నింటిలోనూ యోగ విధానం లేదా ప్రస్తావన దర్శనమిస్తుంది. యోగుల సంభాషణలు నుంచి పుట్టిందే యోగశాస్త్రం అనే వాదనా ఉన్నది. అందుకే ఇది అత్యంత ప్రాచీనమైందని చెప్పవచ్చు. పురాణాల ప్రకారం యోగ విద్యను శివుడు తన భార్య అయిన పార్వతికి ముందుగా వివరించాడని చెబుతారు. యోగం హిందూత్వ అధ్యాత్మిక సాధనల్లో ఒక భాగం. మోక్షసాధనలో భాగమైన ధ్యానం, అంతఃదృష్టి, పరమానంద ప్రాప్తి వంటి ఆధ్యాత్మిక పరమైన సాధనలకు పునాదిగా నిలుస్తుంది. ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనకు మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుంది. హఠయోగంలో భాగమైన శారీరకమైన ఆసనాలు శరీరారోగ్యానికి తోడ్పడతాయి. యోగం అంటే కఠినమైన వ్యాయామం చేయడం కాదు. శరీరాన్ని చిత్రవిచిత్రమైన భంగిమల్లో తిప్పటం అంతకన్నా కాదు. యోగ అనేది ఒక విధానం. మనిషి తన జీవితంలో చేరుకోగలిగిన అత్యున్నత స్థితికి అతడిని చేర్చే ఆధ్యాత్మిక సాధనా మార్గం. యోగ – మనిషిని అతడి గమ్యం చేరుకునే దిశగా ప్రోత్సహిస్తుంది. మనసుకు స్థిరత్వాన్ని కలిగిస్తుంది. జీవితంలోని ప్రతి అడుగులో నడవడికను తీర్చిదిద్దుతుంది. అంతిమంగా కచ్చితమైన మార్గంలో జీవనలక్ష్యాన్ని చేరుకునేలా మార్గదర్శనం చేస్తుంది. యోగసాధన వల్ల వ్యక్తిలోని ఆధ్యాత్మిక శక్తి పునరుత్తేజం పొందుతుంది. మనసు ఆధీనంలోకి వస్తుంది. ఒక్కసారి మెదడు సామరస్యంతో స్ఫూర్తిని కలిగి ఉంటే ఆలోచనలు కూడా హద్దుల్లోనే ఉంటాయి.కాలం గడుస్తున్న కొద్దీ యోగసాధకుడు తన మెదడు తాలూకు కార్యకలాపాల్లో చురుకైన, ఆశావహ దృక్పథాన్ని అనుభవిస్తాడు. ఈ మార్పు కచ్చితంగా జీవనవిధానంపై ప్రతిబింబిస్తుంది. యోగాలో రెండు రకాల పద్ధతులున్నాయి. వాటిలో మొదటిది దైహికం కాగా రెండవది ఆధ్యాత్మికం. ఆసనాలు, క్రియలు, బంధం, ప్రాణాయామం మొదలైన నాలుగు రకాల ముద్రలు దైహిక పద్ధతుల్లో ముఖ్యమైనవి. సరైన శిక్షణతో వ్యాయామాలను అనుసరిస్తూ అదేసమయంలో నిబంధనలను పాటిస్తుంటే ఆధ్యాత్మికపురోగతినికూడాసాధించవచ్చు.ప్రాణాయామంసుఖాసనంలో కూర్చోవాలి. ఎడమముక్కుతో గాలిని నెమ్మదిగా కుడి ముక్కుతో లోపలి గాలిని నెమ్మదిగా బయటకు వదలాలి. ఇది మొదటి ప్రాణాయామం. దీనికి వ్యతిరేకంగా చేసేది రెండో ప్రాణాయామం. ఈ విధంగా పన్నెండు సార్లు ఎడమ, కుడి మారుస్తూ ఒక పూట చెయ్యాలి. మూడు పూటలకూ కలిపి ముప్పయి ఆరు సార్లు చేస్తే అది కనిష్టం. దానికి రెట్టింపు మధ్యమం. నూట ఎనిమిది సార్లు ఉత్తమం. దీని వలన మన శరీరంలో ఉండే ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమానాలనే అయిదు ప్రాణాలు ఎక్కడ ఎలా ఉండాలో అక్కడ అలా స్థిరపడతాయి. వాత, పిత్త, శ్లేష్మాలు ప్రకోపించకుండా ఆరోగ్యం చేకూరుతుంది. ప్రాణశక్తి సమగ్రంగా సాధనోన్ముఖం అవుతుంది.ప్రాణాయామాభ్యాసంలో జాలంధర, ఉడ్యాణ, మూలబంధాలనే మూడు బంధాలున్నాయి. ప్రాణాయమంలో గాలిని వదిలేటప్పుడు తలను గుండెకు తగిలేలా వంచుతూ గాలిపీల్చేటప్పుడు తలను ఆకాశం వైపు పైకెత్తడాన్ని జాలంధర బంధం అంటారు. ప్రాణా యామం చేసేటప్పుడు పొట్టను వీపుకు అంటేలా లోపలికి లాగితే దానిని ఉడ్యాణ బంధం అంటారు. మలద్వారాన్ని బంధించి పైకి లాగితే మూలబంధం అంటారు. పది సెకన్లు పూరకం, నలభైసెకన్లు కుంభకం, ఇరవై సెకన్లు రేచకం నిష్పత్తిలో ఒక ప్రాణాయామ సమయంలో మూడు బంధాలు క్రమంగా చేయవచ్చు.ఏ వయసు వారైనా చేయవచ్చు, తెల్లవారుజాము సమయం శ్రేష్టమైనది, ప్రాణాయామం చేయడానికి కనీసం నాలుగు గంటల ముందు ఏమీ తినకూడదు, మల విసర్జన అనంతరమే ప్రాణాయామం చేయాలి, ప్రాణాయామం తరువాత మత్తుకలిగించే పదార్థాలు సేవించకూడదు, ప్రాణాయామానికి ముందుకూడా స్నానం చేయడం మంచిది, వేసవికాలంలో ప్రాణాయామం చేసే సమయాన్ని తగ్గించుకోవాలి.

# రైసింగ్ హైస్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



**కోరుట్ల జూన్ 21 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
కోరుట్ల పట్టణంలో రైసింగ్ హైస్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించి యోగ కార్యక్రమం నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమానికి యోగ టీచర్ కస్తూరి రాజన్న, ఆధ్వర్యంలో రైజింగ్ హైస్కూల్లో పిల్లలతో యోగా చేయించారు.యోగ వల్ల శారీరక,మానసిక ఆరోగ్యానికి ఎన్నో ఉపయోగాలున్నాయి. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది, ఏకాగ్రతను పెంచుతుంది, శ్వాసకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది,శరీర దృఢత్వాన్ని పెంచుతుంది మరియు నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది.అని వివరించారు.ఈ సందర్భంగా రైసింగ్ స్కూల్ కరస్పాండెంట్ కూడేలా రాజేంద్ర ప్రసాద్, మాట్లాడుతూ శరీరక మానసిక ఆరోగ్యానికి అందించే అద్భుత ప్రక్రియ.శరీరాన్ని ఎలా వంచాలో, ఎలా శ్వాస, తీసుకోవాలో అని యోగాలో చూపించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూడేల లిఖిత,డైరెక్టర్ షానవాజ్ బేగం,చిప్ప మోహన్,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు లో భాగంగా స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్

**కోరుట్ల జూన్ 21 ప్రజాజ్యోతి ప్రతినిధిః**తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ఈ రోజు కోరుట్ల మునిసిపాలిటీలోనీ పాత మున్సిపల్ కార్యాలయంలో వీధి ఆహార ఉత్సవం నిర్వహించడం జరిగింది ఇందులో మెప్మా ఆర్పీలు మరియు మహిళా సంఘుల సభ్యులు తయారుచేసినటువంటి పదార్థాలను స్టాల్స్ లా ఏర్పాటుచేసి విక్రయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీం పాల్గొని వాళ్లు విక్రయిస్తున్న పదార్థాలను కొనడం జరిగింది.



# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు



**కోరుట్ల జూన్ 21 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
కోరుట్ల పట్టణంలోని ప్రకాశం రోడ్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలొ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా దేవాలయ డైరెక్టర్ నేమురి భూమయ్య, తుపాకుల బాజన్న, పాతర్ల సత్యం, పొగుల రమేష్, కలాల అనిల్, జిన్న సురేష్, ఎడ్ల గంగాధర్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ కవిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరాముల అమర్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు ఎంబేరి సత్యనారాయణ, చీటిమెల్లి రంజిత్ గుప్తా, పాతర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.